క్లుప్తంగా

చెంచులకు దుప్పట్ల అందజేత



లింగాల: మండలంలోని అప్పాయపల్లిలోని చెంచు కాలనీకి చెందిన పలు చెంచు కుటుంబాలకు గురువారం యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రాథోడ్ దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చలి నుంచి రక్షణ కోసం దుప్పట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. మాజీ ఎంపీటీసీ కాశీనాథం, నాయకులు సురేందర్‌రావు, రాంచందర్, శశిధర్, చీర్లకృష్ణ, రాజు నాయక్, అచ్చుతారెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

పండ్లు, బ్రెడ్డు పంపిణీ

కొల్లాపూర్: సమాచార హక్కు చట్టం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అజీమ్‌మహ్మద్ జన్మదినం సందర్భంగా గురువారం పట్టణంలోని విశ్వ శాంతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు సమాచార హక్కు చట్టం రక్షణసమితి రాష్ట్ర అధ్యక్షుడు క్రొ కిషన్‌నాయక్ స్వెట్టర్లు, పండ్లు, బ్రెడ్డు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు పగిడిమర్రి యాదగిరి, ఆనంద్, సుకుమార్, ప్రకాష్, మైనోద్దీన్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని చర్చికే కేటాయించాలి

అచ్చంపేట: పట్టణంలోని 293 సర్వే నంబరు భూమిని వలపట్ల సీయోను ఎంబీ చర్చికి కేటాయించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని 293 సర్వే నంబరులో 4.32 ఎకరాలు, 68 సర్వే నంబరులో 1.32 ఎకరాల ప్రభుత్వ భూమిని చర్చికి కేటాయించారని వివరించారు. అప్పట్లో పాస్టర్ యూసుఫ్ పంతులు పేరుపై భూమి ఇచ్చారని కాలక్రమేనా ఆయన వారసులు, ఇతరుల పేర్లపై పట్టా చేశారని తెలిపారు. వారి పేర్లపై ఉన్న భూమిని చర్చి పేరుతో ఇవ్వాలని కోరారు. సుధాకర్, అనిల్, జాన్‌రాజ్, సిమోన్, సుందర్‌రాజ్, ప్రభాకర్, స్వామి ఉన్నారు.

నిధులు మంజూరు

కల్వకుర్తిరూరల్: మండలంలోని జిల్లెల్లలో విద్యుత్ సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి దాదాపు రూ.కోటి నిధులు మంజూరు చేసినట్లు మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు పేర్కొన్నారు. గురువారం ఆయన ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. మంజూరైన నిధులతో ట్రాన్స్‌ఫార్మర్లు, కాలం చెల్లిన విద్యుత్ తీగలు, స్తంభాలు, వీధిదీపాల ఏర్పాటు చేస్తారని పేర్కొన్నారు.

ఫ్లెక్సీ చింపిన వారిపై చర్యలు తీసుకోవాలి

అమ్రాబాద్: మండల కేంద్రంలో బీఆర్‌ఎస్‌కు సంబంధించిన ఫ్లెక్సీని చింపిన దుండగులను కఠినంగా శిక్షించాలని బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పంబలి మల్లేష్ డిమాండ్ చేశారు. గురువారం అమ్రాబాద్‌లో స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. పోలీసులు నిందితులను వెంటనే గుర్తించాలన్నారు. కార్యక్రమంలో ధర్మయ్య, భారతి, నాసర్, నిరంజన్, పురుషోత్తం, మున్నా తదితరులు ఉన్నారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి

తెలకపల్లి: మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు గోపస్ లక్ష్మన్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. మార్కెట్‌లో క్వింటాల్‌కు రూ.8 నుంచి రూ.10 వేలు ధర ఉండటంతో రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. క్వింటాల్‌కు రూ.18 వేలు మద్దతుధర ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

కిరాణ దుకాణంలో చోరీ

బల్మూర్: మండలంలోని తుమ్మెన్‌పేటలో బుధవారం రాత్రి ఓ కిరాణ దుకాణంలో జరిగిన చోరీ ఘటనపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రమాదేవి తెలిపారు. గ్రామానికి చెందిన అబ్దుల్లాకు సంబంధించిన కిరాణ దుకాణంలో గ్రామానికి చెందిన కరుణాకర్ బుధవారం అర్ధరాత్రి షెటర్‌ను ధ్వంసం చేసి రూ. 15 వేల నగదుతో పాటు వస్తువులను ఎత్తుకెళ్లాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కారు డ్రైవర్‌పై కేసు నమోదు

తిమ్మాజిపేట: మండల కేంద్రం సమీపంలో బుధవారం సాయంత్రం బైక్‌పై వెళ్తున్న ఏఆర్ ఏఎస్‌ఐ గుణవర్ధన్‌ను ఢీకొట్టిన కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ నరేందర్‌రెడ్డి తెలిపారు. బాధితుడు హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. బాధితుడి కుమారుడు సాయితేజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

చారకొండ: మండలంలోని నూకల చింతవాడిక తండా, సిర్సనగండ్లలో శుక్రవారం అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ పర్యటిస్తారని గురువారం మండల అధ్యక్షుడు బాల్‌రాం గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. డీఎల్‌ఐ కాల్వ పరిశీలన, భూనిర్వాసితులతో సమావేశం నిర్వహిస్తారని పేర్కొన్నారు.

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి



అచ్చంపేటలో నిరవధిక సమ్మె చేస్తున్న హమాలీ కార్మికులు

అచ్చంపేట రూరల్: సివిల్ సప్లయ్ గోదాం హమాలీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లేష్ డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం నాటికి రెండో రోజుకు చేరింది. సమ్మెకు సీఐటీయూ, ఎస్ఎఫ్ఐ, మహిళా సంఘం, రైతు సంఘం సభ్యులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ హమాలీ కార్మికుల ఒప్పందం ముగిసిందని, కొత్త జీఓ అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పినా ప్రస్తుతం ప్రకటించలేదన్నారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మెను కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మికులు జంగయ్య, చంద్రయ్య, బక్కయ్య, తిరుపతయ్య, రాము, ప్రజాసంఘాల నాయకులు దేశ్యానాయక్, నిర్మల, సయ్యద్, రాములు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమ్మె

కల్వకుర్తిరూరల్: సివిల్ సప్లయ్ స్టాక్ పాయింట్ల హమాలీల సమస్యలు పరిష్కరించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్‌రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు డిమాండ్ చేశారు. పట్టణంలో గురువారం హమాలీలు సమ్మెకు కొనసాగించారు. ఈ సందర్భంగా సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. బాల్‌రెడ్డి, పరశురాములు, బాలయ్య, జంగయ్య, బీరయ్య, పాల్గొన్నారు.

మార్మోగిన అయ్యప్ప నామస్మరణ



వెల్దండలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

వెల్దండ: మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో గురువారం అయ్యప్ప స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాముల నామస్మరణ మార్మోగింది. అయ్యప్పస్వాముల పూజల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. స్వాములు కల్వకుర్తి మార్కెట్ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్‌కుమార్ దంపతులు అన్నదానం చేశారు. అనంతరం అయ్యప్పస్వాములు ఇరుముడులు ధరించి శబరిమలకు తరలివెళ్లారు. కార్యక్రమంలో బాలాజీసింగ్, భూపతిరెడ్డి, బచ్చు రామకృష్ణ, వెంకటయ్యగౌడు, జంగయ్యయాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, మోతిలాల్‌నాయక్, పర్వత్‌రెడ్డి, ఎర్రశ్రీను ముదిరాజ్, అలీ, నారాయణ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

చారకొండ: కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని మండలంలోని జేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు గురువారం ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నూతన సంవత్సరం సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పవన్ నాయక్, పరశురాములు, వెంకటేష్, రాజు, శేఖర్, యాదగిరి, ప్రశాంత్, కృష్ణయ్య ఉన్నారు.

మంత్రికి వినతి



కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా గ్రంథాలయ భవనానికి ప్రముఖ కవి కపిలవాయి లింగమూర్తి పేరు పెట్టాలని వెన్నెల సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ఎక్సైజ్ సాంస్కృతిక, పర్యాటకల శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావుకి వినతి పత్రం అందించారు. గురువారం హైదరాబాద్‌లోని మంత్రి చాంబర్‌లో అధ్యక్షుడు మచ్చర్ల దినకర్, కార్యదర్శి సీనియర్ జర్నలిస్టు కందికొండ మోహన్, సామాజిక కవి ఎదిరపల్లి కాశన్న తదితరులు మంత్రిని కలిశారు. మంత్రి స్పందిస్తూ రాష్ట్ర గ్రంథాలయ శాఖ చైర్మన్‌కు, సంబంధిత శాఖ అధికారులకు పంపిస్తానని, కపిలవాయి పేరు పెట్టేల కృషి చేస్తానని తెలిపారు.

బాధితులకు మంత్రి పరామర్శ

కొల్లాపూర్: పట్టణంలోని తొమ్మిదో వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు అన్వర్‌పాషా తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్నా మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం అన్వర్‌పాషాను పరామర్శించి ఓదార్చారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇటీవల ప్రమాదంలో గాయపడ్డ మంత్రి క్యాంపు కార్యాలయం స్పెషలాఫీసర్ నాగరాజును కూడా పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట నాయకులు నర్సింహ్మారావు, హన్మంతునాయక్, రహీంపాషా, పసుపుల నర్సింహ్మా, ఖాదర్‌పాషా, వెంకటేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

మొక్కలను అందుబాటులో ఉంచాలి



సమావేశంలో పాల్గొన్న ఎంపీడీఓ, అధికారులు

లింగాల: ప్రతి గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన నర్సరీలలో వర్షాకాలంనాటికి మొక్కలను అందుబాటులో ఉంచాలని ఎంపీడీఓ ఆంజనేయులు సంబంధిత పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పలు అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో నర్సరీల ఏర్పాటు పనులలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా మండలంలోని అందరు కార్యదర్శులు నర్సరీల ఏర్పాటులో ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ఆయా నర్సరీలలో నిర్దేశించిన మొక్కలను తప్పని సరిగ్గా పెంచాలని సూచించారు. ప్రతి పంచాయతీలో ఇంటి పన్నులను వసూలు చేయాలన్నారు. అంతకు ముందు గ్రామాలలో పర్యటించిన ఎంపీడీఓ నర్సరీల పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల సర్వే పరిశీలన

మండలంలోని అవుసలికుంటలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపీడీఓ ఆంజనేయులు పరిశీలించారు. సర్వేలో పారదర్శకత ఉండాలని, ఎలాంటి పారపాట్లు దొర్లకుండా జాగ్రత్త పడాలని ఆయన సర్వే సిబ్బందికి సూచించారు. అప్పాయపల్లిలో మూడో రోజు ఇందిరమ్మ కమిటీలు సర్వేను నిర్వహించారు.

బీజేపీ గెలుపే లక్ష్యం



ఉప్పునుంతల: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టం చేస్తున్నామని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తమటం శేఖర్‌గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మండల అధ్యక్షుడి ఎన్నికపై ఎన్నికల అధికారిగా ఆయన పాల్గొని మండలంలోని పార్టీ బూత్ స్థాయి అధ్యక్షులు, పార్టీ క్రియాశీలక సభ్యత్వం పొందిన నాయకుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. 6న మండల అధ్యక్షుడి పేరు ప్రకటిస్తామన్నారు. అంతకుముందు ఆయనను పార్టీ మండల స్థాయి నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి కుందేళ్ల సైదులుయాదవ్, మండల నాయకులు సురేందర్‌రెడ్డి, రమేష్, ఎల్లయ్యయాదవ్, మహేష్‌యాదవ్, బ్రహ్మచారి, అంజనేయులు పాల్గొన్నారు.

బకాయిలు విడుదల చేయాలి



కల్వకుర్తిరూరల్: విద్యార్థులకు చెల్లించాల్సిన పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అనీల్‌కుమార్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఈ నెల 8న నిర్వహించే బీసీ విద్యార్థుల సమర శంఖారావం వాల్ పోస్టర్‌లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5 సంవత్సరాలుగా ఉపకార వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని వాపోయారు. కార్యక్రమంలో భానుచందర్, శివప్రసాద్, విక్రమ్‌గౌడ్, గణేష్ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు ఢీకొని వృద్ధురాలికి గాయాలు

కొల్లాపూర్: పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయ సమీపంలో ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో వృద్ధురాలికి గాయాలైన ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బస్టాండ్ వెనక ప్రాంతంలో నివసిస్తున్న వృద్ధురాలు వడ్డెర మల్లమ్మ పింఛన్ డబ్బులు తెచ్చుకునేందుకు సంతబజారులో గల బ్యాంకుకు బయలుదేరింది. గాంధీ విగ్రహం సమీపంలో డివైడర్ మలుపు వద్ద ఆర్టీసీ బస్సు వృద్ధురాలిని ఢీకొన్నది. గాయపడిన మల్లమ్మను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లగా వైద్యుల సూచన మేరకు జిల్లా ఆస్పత్రికి తరలించారు.

చీడపీడల నివారణకు చర్యలు



పెద్దకొత్తపల్లి: చీడ పీడ నివారణకు చర్యలు తీసుకుంటునట్లు ఏడీఏ వాసు అన్నారు. సాగు చేసిన పంటపొలాలను ఏఓ, ఏఈఓలు సందర్శించి రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలని పేర్కొన్నారు. గురువారం వ్యవసాయ అధికారులతో మండల కేంద్రంలోని రైతువేదికలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటలకు వచ్చే చీడపీడలపై రైతులకు కావలసిన పురుగు మందులను తెచ్చుకునే విధంగా చీటీలు రాసి ఇవ్వాలన్నారు. పురుగు మందులను స్ప్రే చేసే విధానంపై రైతులకు అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడే విధంగా రైతులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఏడీఏ వాసు పరిశీలించారు. ఎరువుల దుకాణాలలో రైతులు కొనుగోలు చేసిన పురుగు మందుల ఎరువులకు రశీదులు ఇవ్వాలని సూచించారు. ఎరువుల దుకాణాలలో స్టాక్ బోర్డ్‌ను, ధరల పట్టికను ఏర్పాటు చేయాలన్నారు. ఏఓ శిరీష, ఏఈఓ జానకిరామ్ పాల్గొన్నారు.

అధిక ఫీజుల దోపిడీ అరికట్టాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: ప్రైవేటు విద్యా సంస్థలలో విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని గురువారం బీఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు ఎంఈఓ శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కొంగరి రామకృష్ణ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలో వసూలు చేస్తున్న అధిక ఫీజులను అరికట్టాలని పాఠశాలలను తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని పాఠశాలలో విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఆరోపించారు. పాఠ్య పుస్తకాలు, నోటు బుక్స్ పాఠశాలలో అమ్ముతున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు మద్దెలబండ సాయిబాబు, భానుప్రసాద్, మహేష్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే అభివృద్ధి



తాడూరు: విద్యతోనే అభివృద్ధి సాధ్యమని ఉమ్మడి జిల్లా రిటైర్డ్ డీఈఓ విజయ్ కుమార్ అన్నారు. గురువారం బాపుబాటలో సత్యశోధన పాదయాత్రలో భాగంగా మండలంలోని మేడిపూర్, ఆకునెల్లికుదురు చేరుకుంది. రోడ్డు వెంట పాదయాత్ర చేస్తున్న ఆయన మార్గమధ్యలో కూలీలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన వారి పిల్లలను పాఠశాలకు పంపించాలని, విద్యతోనే జ్ఞానం వస్తుందని, నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని వారికి ఆయన గుర్తు చేశారు. పంటల వివరాలు, గ్రామీణ జీవన విధానం వంటి వాటిని వారిని అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట ఎంపీడీఓ బ్రహ్మచారితో పాటు పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

రికార్డుల తనిఖీ



పెద్దకొత్తపల్లి: అంగన్‌వాడీ కేంద్రాలను టీచర్లు సక్రమంగా నిర్వహించాలని సీడీపీఓ వెంకటరమణమ్మ అన్నారు. మండల కేంద్రంలోని 1వ అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. పౌష్టికాహారం పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అంగన్‌వాడీ కేంద్రానికి ఫర్నిచర్‌ను సీడీపీఓ పంపిణీ చేశారు.

నిత్యాన్నదానానికి విరాళం

అచ్చంపేట రూరల్: శ్రీశైల ఉత్తర ముఖద్వారమైన ఉమామహేశ్వర క్షేత్రంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానానికి భక్తులు విరాళాలు అందిస్తున్నారు. గురువారం హైదరాబాద్ ప్రాంతానికి చెందిన పులుసు ఉమామహేశ్వర్‌రెడ్డి అర్చన దంపతులు ఆలయంలో పూజలు చేసి నిత్యాన్నదానం కోసం రూ. 25116లను ఆలయ కమిటీ చైర్మన్ బీరం మాధవరెడ్డికి అందజేశారు. దాతలను ఘనంగా సన్మానించారు.



అగ్ని ప్రమాదాలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఫారెస్టు అధికారులు

కొల్లాపూర్ రూరల్: కొల్లాపూర్ ప్రాంతంలో ఉన్న నల్లమల అడవిలో అగ్ని ప్రమాదాల నివారణపై మండలంలోని మొలచింతపల్లి, ఎర్రగట్టు బొల్లారం, అంజనగిరి గ్రామాలలో ఫారెస్టు రేంజర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఫారెస్టు అధికారులు, సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మొలచింతపల్లిలో ఫారెస్టు అధికారులు మాట్లాడుతూ పశువుల, గొర్రెల కాపరులు ఎవరు కూడా అటవీలోకి వెళ్లొద్దన్నారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం 1972 ప్రకారం అటవీకి నిప్పు పెట్టడం నేరమన్నారు. అటవీలోకి అగ్గిపెట్టెలు, ఎలాంటి ప్లాస్టిక్ పదార్థాలు నిషేధించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మొలచింతపల్లి మాజీ సర్పంచ్ కొమ్మరాజు, సెక్షన్ అధికారులు షౌరి, నీలేష్, బయన్న బీట్ అధికారులు నవీన్, లక్ష్మయ్య, కిరణ్, మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ ఎరువులతో అధిక దిగుబడి



అవగాహన కల్పిస్తున్న ఏఈఓ శివానంద్

లింగాల: కాంప్లెక్స్ ఎరువులతో అధిక దిగుబడి సాధించవచ్చని ఏఈఓలు శివానంద్, భరత్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని అంబట్‌పల్లి, సూరాపూర్ రైతు వేదికలలో ప్రత్యామ్నాయ ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూటి ఎరువులైన యూరియా, సూపర్ పాస్పేట్, మ్యూరేట్ ఆఫ్ పొటాష్ రూపంలో వేసుకోవాలన్నారు. 125 కిలోల యూరియాను తీసుకొని(40 కిలోలు దమ్ములో మరో 40 కిలోలు దుబ్బు చేసే దశలో, 45 కిలోలు అంకురం దశలో) 150 కిలోల సూపర్ పాస్పేట్ మొత్తం దమ్ములో వేసుకోవాలన్నారు. 30 కిలోల మ్యూరెట్ ఆఫ్ పొటాష్ 15 కిలోలు దమ్ములో మరో 15 కిలోలు అంకురం దశలో వినియోగించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యం



కొల్లాపూర్ రూరల్: విద్యారంగంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ ఎంపీటీసీ సభ్యులు కోంద్ర బిచ్చయ్య, బీఆర్ఎస్ మండల నాయకుడు భాస్కర్ రావులు అన్నారు. గురువారం మండలంలోని కుడికిల్ల గ్రామ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను వారు సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. బియ్యంలో పురుగులు కన్పించడంతో ప్రధానోపాధ్యాయులు చెన్నయ్యను ప్రశ్నించారు. ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని వెంటనే కొత్త ఉపాధ్యాయులను కేటాయించాలని మండల విద్యాధికారికి విన్నవించారు. నాయకులు వెంకటేశ్వరావు, బయన్న, అర్జున్, పరమేష్, శేఖర్, శివ, రాముడు, శంకరయ్య, శ్రీనివాసులు, రాముడు, మల్లేష్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు వినతి



మన్ననూర్: అచ్చంపేట నియోజక వర్గంలోని దివ్యాంగులందరికి అవసరమైన ఉపకరణాలు అందజే యాలని దివ్యాంగుల హక్కుల వేదిక రాష్ట ఉపాధ్యక్షుడు కొడావత్ రవి ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను గురువారం అచ్చంపేటలో మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. దీనికి ఎమ్మెల్యే స్పందిస్తూ బ్యాటరీ సైకిల్, ట్రై సైకిల్, చెవి మిషన్, చంక కర్రలు, తదితరాలు అందజేసేందుకు ఎంపీ మల్లు రవితో కలిసి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



నాగర్‌కర్నూల్‌రూరల్: పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని కోరుతూ గురువారం మున్సిపల్ శాఖ మేనేజర్‌కు సీపీఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్‌ను కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకుడు రామయ్య మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు డబుల్‌బెడ్రూం ఇళ్లు ఇస్తామని మాయమాటలతో మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, మధు, సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ ఆర్‌ఓతో సుధాకర్‌రావు భేటీ



కొల్లాపూర్: నేషనల్ హైవే అథారిటీ తెలంగాణ రీజనల్ ఆఫీసర్ కృష్ణప్రసాద్‌తో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు భేటీ అయ్యారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో ఆర్ఓ ను కలిశారు. 167కే జాతీయ రహదారి పనుల పురోగతి గూర్చి చర్చించారు. ఈ సందర్భంగా ఎల్లేని మాట్లాడుతూ ఐకానిక్ వంతెన నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్ అంశాలపై ప్రస్తావించినట్లు వివరించారు. ఈనెల 10 వతేదీ నాటికి టెండర్లు పూర్తిచేస్తామని అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు. నేషనల్ హైవే, ఐకానిక్ బ్రిడ్జికి నిధులు మంజూరుచేసినందుకు ప్రధాని మోడీ, కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. నేషనల్ హైవే తరహాలోనే కొల్లాపూర్‌కు రైల్వేలైన్ తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.

నర్సరీల పరిశీలన



తాడూరు: మండలంలోని మేడిపూర్, ఆకునెల్లికుదురు గ్రామాల్లో నర్సరీలను గురువారం ఎంపీడీఓ బ్రహ్మచారి పరిశీలించారు. కవర్లలో సారవంతమైన మట్టిని నింపి నాణ్యమైన విత్తనాలను విత్తాలన్నారు. నీటిని క్రమం తప్పకుండా ఏర్పాటు చేయడంతో పాటు పిచ్చి మొక్కలు లేకుండా చూడాలని నిర్వాహకులకు సూచించారు. మొక్కలను ఎండిపోకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శివ ఉన్నారు.

ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం



బిజినేపల్లి: పీఎం కిసాన్ సమ్మాన్ నిధి రూ.6000 నుంచి రూ.10,000 పెంచుతూ ప్రధాని నరేంద్రమోదీ నిర్ణయం తీసుకోవడంతో బీజేపీ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు భూషయ్య మాట్లాడుతూ బీజేపీతోనే రైతుల సంక్షేమ సాధ్యమన్నారు. డీఏపీ ఎరువుల తగ్గించడం శుభపరిణామమన్నారు. నారాయణచారి, లక్ష్మీనారాయణ, జాకీర్‌హుస్సేన్, తిరుపతయ్య, బాలస్వామి, కృష్ణ, రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



డైరీని విడుదల చేస్తున్న కోదండరాం

కల్వకుర్తిరూరల్: పట్టణానికి చెందిన న్యాయవాది యాదిలాల్ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్, డైరీని గురువారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కోదండరాం ఆవిష్కరించారు. న్యాయవాదులు ప్రజాచైతన్య సామాజిక సేవ కార్యక్రమంలో తమ వంతు పాత్ర పోషించాలని ఎమ్మెల్సీ కోరారు. కార్యక్రమంలో నర్సింహ, సత్యం, యాదిరెడ్డి, పద్మనాభం, జానకిరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దోమలపెంట: స్థానికి భూగర్భ జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలో గురువారం సీఈ రామసుబ్బారెడ్డి, ఎస్ఈ(ఓఅండ్ఎం)ఆదినారాయణ, ఎస్ఈ(సివిల్)రవీంద్రకుమార్, డీఈలు శ్రీశైలం దేవస్థాన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. హెచ్-64 యూనియన్ నాయకులు లక్ష్మయ్య, మల్లికార్జున, డీఈలు శ్రీనివాసరెడ్డి, సుధాకర్, శ్రీకుమార్‌గౌడ్, గోపాల్, వెంకటకృష్ణ, ఈఈ రవీంద్ర పాల్గొన్నారు.

తిమ్మాజిపేట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జంగయ్య ఉపాధ్యాయులతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించారు. జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, మండల అధ్యక్ష, కార్యదర్శులు నసీర్, రాధాకృష్ణ, సలహాదారు రాములు, ఉపాధ్యక్షుడు హారిక, ఎల్లయ్య, అనిత, తదితరులు పాల్గొన్నారు.